క్లుప్తంగా

నాణ్యమైన విద్యుత్ సరఫరా



8 ఎంవీఏను ప్రారంభించిన అనంతరం విద్యుత్ అధికారులు

అర్ధవీడు (కంభం): మండలంలోని పాపినేనిపల్లి 33/11కెవి సబ్ స్టేషన్‌లో ఉన్న 5 మెగావాట్స్ యాంపియర్‌ను 8 మెగా వాట్స్ యాంపియర్‌గా అప్‌గ్రేడ్ చేయడంతో సబ్‌స్టేషన్ పరిధిలోని పాపినేనిపల్లి, బొల్లుపల్లి, అచ్చంపేట గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని ఏఈ నారాయణరెడ్డి తెలిపారు. గురువారం నూతన యాంపియర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తేవని, నూతనంగా ఏర్పాటు చేసిన 8 ఎంవీఏతో ఇక నుంచే పగలే 9 గంటలు విద్యుత్ సరఫరా ఇచ్చే అవకాశం ఉందన్నారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గురవయ్య, అసిస్టెంట్ ఇంజినీర్ సాంబశివరావు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఒంగోలు మండలంలో భారీ వర్షం

ఒంగోలు రూరల్ : మండలంలో గురువారం ఉదయం నుంచి భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులు, పిడుగులతో కూడిన వర్షం కురవడంతో ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు. పలు లోతట్టు కాలనీలు జలమయమయ్యాయి. వర్షం, గాలి కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఇంటర్నెట్ సేవలు కూడా నిలిచిపోయాయి. ఈ వర్షంతో పొగనారు, వరినాట్లు వేసేందుకు రైతులు సమాయత్తమయ్యారు. మిరపతోటలు, జూట్ పంటలకు ఈ వర్షం ఎంతో మేలు చేకూరుస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి నగదు

నాగులుప్పలపాడు : నాగులుప్పలపాడు కూడలిలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన అంబేడ్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు. గురువారం నాగులుప్పలపాడులో విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన.. నిర్వాహకులు విజయేంద్ర బహుజన్, గుంపుల సుబ్బారావు, కమిటీ సభ్యులకు నగదు అందజేశారు.

పేదలకు భోజనం అందజేత

కొత్తపట్నం : మదర్ థెరిసా హెల్పింగ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం పేదలు, భిక్షాటన చేసే వృద్ధులు, అనాథలు, అంధులు, వికలాంగులకు భోజనాలు పంపిణీ చేశారు. దాతలు డాక్టర్ దారా చెన్నకేశవ ప్రాణహిత గార్ల కుమారుడు విరజ్ కేశవ్ రెండో పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ డి.కేశవ, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాల పరిశీలన

ఒంగోలు సెంట్రల్: రాబోయే సార్వత్రిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బీజేపీ జిల్లా కార్యదర్శి తీగల సత్యవతి కోరారు. ఒంగోలులోని చంద్రయ్యనగర్‌లో పార్టీ నగర అధ్యక్షుడు మనోజ్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. మండలంలో శక్తి కేంద్రాలు, బూత్ కమిటీలు ఓటర్ జాబితాల పరిశీలన, తదితర అంశాలపై నాయకులు అనుసరించిన విధివిధానాలపై చర్చించారు. తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఖలీఫాతుల్లాబాషా, రాష్ట్ర మహిళా నాయకురాలు మీనాకుమారి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

పేరిరెడ్డిని అభినందించిన ఎంపీ సురేష్

చినగంజాం: జిల్లా ప్రధానోపాధ్యాయుల విభాగంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పిడపర్తి పేరిరెడ్డిని బాపట్ల ఎంపీ నందిగం సురేష్ అభినందించారు. గురువారం ఎంపీ నందిగం సురేష్‌ను ఆయన స్వగృహంలో పిడపర్తి కలిశారు. విద్యారంగానికి ఆయన అందించిన అనేక కార్యక్రమాలతో పాటు, ఎన్‌సీసీ చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందించడం అభినందనీయమన్నారు.

ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎంపిక

జె.పంగులూరు: మండలంలోని పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఏపీటీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షునిగా తన్నీరు వెంకట్రావు, ప్రధాన కార్యదర్శిగా షేక్ రహంతుల్లాని ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ ఏపీటీఎఫ్ సభ్యులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు.

లక్ష్మీ నరసింహుని ఆదాయం రూ. 4.62 లక్షలు

అద్దంకి: జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన శింగరకొండ క్షేత్రధిపతి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో గురువారం దేవాదాయ శాఖ అధికారులు సమక్షంలో హుండీ లెక్కించారు. మొత్తం భక్తుల కానుకల ద్వారా లభించిన ఆదాయం రూ.4,62,891 వచ్చినట్లు ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శైలేంద్ర కుమార్, ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు నర్రావుల ఏడుకొండలు, ఈవో కోటిరెడ్డి పర్యవేక్షించారు.



దోసకాయలపాడులో వినాయక విగ్రహం వద్ద పూజలు చేస్తున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



వినాయక నిమజ్జనంలో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

ఘనంగా వినాయక నిమజ్జనాలు



నిమజ్జనానికి తరలి వెళ్తున్న గణేషుడు



కొత్తపాలెంలో వాహనం నడుపుతున్న మద్దిశెట్టి రవీంద్ర, ఎంపీపీ, జెడ్పీటీసీ



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సుబ్బమ్మ

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని దోసకాయలపాడు, కొత్తపాలెంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దోసకాయలపాడులో వైఎస్సార్ సీపీ నాయకులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎంపీపీలు పోశం మధుసూదన రెడ్డి, కోటా రామిరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఐవీ సుబ్బారెడ్డి, సర్పంచ్ కోటా శివలక్ష్మి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. కొత్తపాలెంలో జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి రవీంద్ర పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, కోఆప్షన్ సభ్యులు కరిముల్లా, సర్పంచ్‌లు సుమలత శ్రీకాంత్‌రెడ్డి, చార్లెస్ సర్జన్, వలి, యాడికి యలమందారెడ్డి పాల్గొన్నారు.

గణేష్ మండపం వద్ద అన్నదానం

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలోని విద్యానగర్‌లో జి. శ్రీనివాసులరెడ్డి అండ్ బ్రదర్స్ ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని మండపం వద్ద గురువారం మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి సతీమణి సుబ్బమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సుబ్బమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి కల్పన, నాయకులు సూరెడ్డి రామసుబ్బారెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి తరలి వెళ్లిన గణేషుడు

యర్రగొండపాలెం: స్థానిక కొలుకుల సెంటర్‌లో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడు గురువారం నిమజ్జనానికి మార్కాపురం చెరువుకు బయల్దేరి వెళ్లాడు. ఈ సందర్భంగా నిర్వాహకులు పట్టణంలో పెద్ద ఎత్తున ఊరేగింపు చేపట్టారు. ఊరేగింపులో కోలాటం, భజన కార్యక్రమాలు నిర్వహించి దాదాపు 45 కిలో మీటర్ల దూరంలో ఉన్న మార్కాపురం చెరువుకు తరలించారు.

వినాయక నిజ్జనంలో ఎమ్మెల్యే మద్దిశెట్టి

దర్శి: పట్టణంలోని పుచ్చల మిట్టలో జరిగిన వినాయక స్వామి నిజ్జనం పురస్కరించుకొని గురువారం ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, మద్దిశెట్టి శ్రీధర్ ప్రత్యేక పూజలు చేశారు. అందరూ రంగులు చల్లుకుని కోలాహలంగా వినాయకుని నిమజ్జనం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జాషువాకు ఘన నివాళి



జాషువాకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు



జాషువాకు నివాళులర్పిస్తున్న నాయకులు



మాట్లాడుతున్న ఎస్సై రామకృష్ణ

యర్రగొండపాలెం: సాహితీ జగత్తులో దళిత సాహిత్యానికి ఉనికినిచ్చి అద్భుత రచనలతో సమాజ సంస్కరణకు పాటుపడిన నవ యుగకవి గుర్రం జాషువా జయంతి సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన గుర్రం జాషువా విగ్రహానికి వారు పూలమాలలు వేసి స్మరించుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ మూడమంచు బాలగురవయ్య, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మందుల ఆదిశేషు, కో ఆప్షన్ సభ్యుడు ఎస్.విజయకుమార్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్, ఉద్యోగ సంఘాల నాయకుడు అలేటి నాగయ్య పాల్గొన్నారు.

త్రిపురాంతకం: మండల కేంద్రం త్రిపురాంతకం పట్టణంలో గుర్రం జాషువా, భగత్‌సింగ్‌ల చిత్రపటాలకు విద్యార్థులు గురువారం పూలమాల వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ గుర్రం జాషువా నిరాడంబర వ్యక్తిత్వం గలవారని, అనేక రచనలు చేసి సామాజిక సమగ్రతకు కృషి చేశారని కొనియాడారు. సామాజిక సమర్థత వేదిక కన్వీనర్ కె.పిచ్చయ్య, సాహితీవేత్త నాసరయ్య, ఎం.నారాయణ, ఎస్.నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశభక్తి చాటిన మహనీయుడు జాషువా

దర్శి: దేశ భక్తి చాటిన మహనీయుడు గుర్రం జాషువా అని ఎస్సై రామకృష్ణ అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం ప్రాంగణంలో జాషువా 128వ జయంతి వేడుకలు అన్నవరపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. జాషువా చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జాషువా పద్యాలు ఆలపించిన కళాకారులందరికీ పౌరసన్మానం చేశారు. ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ సమ సమాజానికి కుల వివక్ష అంటరాని తనం రూపు మాపేందుకు అనేక అనేక పోరాటాలు చేసిన మహనీయుడని కొనియాడారు. సంఘ సేవకులు జీవీ రత్నం, దళిత ప్రజాసంఘాల నాయకులు కండ్లకుంట మార్కు, ప్రేమ్‌కుమార్, మోషే, ప్రసాద్, యర్రయ్య, డగ్లస్, కొండయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

నాగయ్యను పరామర్శించిన మంత్రి సురేష్



నాగయ్యను పరామర్శిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

యర్రగొండపాలెం: అనారోగ్యంతో బాధపడుతున్న మందా నాగయ్యను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గురువారం పరామర్శించారు. మండలంలోని అమానిగుడిపాడుకు చెందిన నాగయ్య అనారోగ్యంతో తాడేపల్లిలోని మణిపాల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మంత్రి వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. ఆయన పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకొని ఖర్చుల కోసం కొంత మేరకు ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు మంత్రి ధైర్యం చెప్పి ఓదార్చారు.

భవ్యశ్రీ హంతకులను శిక్షించాలి

మార్కాపురం రూరల్: వడ్డెర సామాజిక వర్గానికి చెందిన భవ్యశ్రీని దారుణంగా హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మార్కాపురం మండలం రాయవరంలో గురువారం రాత్రి క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. వడ్డెర సంఘ సభ్యులు శానంగుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో యువత, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని ర్యాలీలో పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఏర్పాటుకు స్థల పరిశీలన

దొనకొండ: స్థానిక స్టేట్ బ్యాంక్ శాఖ ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాన్ని కందుకూరు స్టేట్ బ్యాంక్ శాఖ రీజినల్ మేనేజర్ సూర్య ప్రకాష్ గురువారం పరిశీలించారు. త్వరలో ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. స్థానికులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. యం.కిరణ్, ఏ.ప్రభుదాసు, పరుచూరి రామలింగయ్య, పులిమి రమణాయాదవ్, అజయ్ ఉన్నారు.

ఎంఎస్ స్వామినాథన్‌కు ఘన నివాళి



స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జన విజ్ఞాన వేదిక సభ్యులు

మార్కాపురం: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని శ్రీవిద్య కోచింగ్ సెంటరులో భారత వ్యవసాయ శాస్త్రవేత్త, హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌కు పర్యావరణ కమిటీ కన్వీనర్ చక్కిలం శ్రీధర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి, గోధుమ తదితర పంటలపై ఆయన చేసిన కృషితోనే భారతదేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు. జేవీవీ జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బి.శరత్ మాట్లాడుతూ.. ప్రపంచంలో ఆకలి, పేదరిక నిర్మూలన కోసం ఎంఎస్ స్వామినాథన్ అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ ఇతర దేశాల్లోని మేలైన వరి రకాలను మనదేశంలో ప్రవేశపెట్టి వాటి నుంచి కొత్త వరి వంగడాలను ఉత్పత్తి చేశారన్నారు. కరువు అంచుల్లో ఉన్న భారత వ్యవసాయ రంగాన్ని స్వయం సమృద్ధివైపునకు తెచ్చారన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంకట్రావు, ఆర్.విప్లవకుమార్, వి.నందగోపాల్, రామసుబ్బారెడ్డి, అంజి, పి.భార్గవి, భవానీ, ప్రమీల, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడుచుకోవాలి



మాట్లాడుతున్న పాస్టర్ ఏసుదాస్

మార్కాపురం టౌన్: యువత దేవుడు నిర్ణయించిన సన్మార్గంలో నడుచుకోవాలని తెలుగు బాప్టిస్టు చర్చి పాస్టర్ సీహెచ్ ఏసుదాస్ సూచించారు. గురువారం స్థానిక ఏబీఎం కాంపౌండ్‌లోని తెలుగు బాప్టిస్టు చర్చిలో యవ్వనస్థుల కూడిక ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. యువత రోజూ దేవుని వాక్యాన్ని అనుసరించాలన్నారు. కార్యక్రమంలో చర్చి అధ్యక్షుడు జి.జయపాల్, సెక్రటరీ ఎస్.ప్రభుదాస్, డైరెక్టర్ డాక్టర్ లీనాగ్రేస్, తర్లుపాడు ఎంఈఓ సుజాత, కౌన్సిలర్ డి.హర్షిత, రాంప్రకాష్, లావణ్య, స్వరూప్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

గిద్దలూరు రూరల్: మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ముస్లింలు పట్టణంలోని పీఆర్ కాలనీలోని వృద్ధాశ్రమం, ప్రభుత్వ వైద్యశాల, శిశు సంక్షేమశాఖ బాలసదన్‌లోని చిన్నారులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయబ్‌రసూల్ మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మానవ సేవ చేయాలనే మంచి ఉద్దేశంతో పేదలు, రోగులు, చిన్నారులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ముస్లిం నాయకులు షేక్ మస్తాన్‌వలి, ఖాజా, పెద్దవలి, లతీఫ్ ఖాన్, బాష, ముండ్లపాడు మాజీ సర్పంచి శేఖర్ పాల్గొన్నారు.

మహ్మద్ ప్రవక్త బోధనలు అమూల్యం

వేటపాలెం: ముస్లింలు మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబీ పండుగను ఘనంగా గురువారం నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త సమస్త మానవాళికి అందించిన బోధనలు అమూల్యమైన వన్నారు. ఈపండగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకొన్నారు. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు, ఊరేగింపులు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ముస్లింలు సోదర భావం, ధర్మచింతన ఉండాలని బోధనలు తెలపుతాయన్నారు. మసీదుల్లో మహమ్మద్ ప్రవక్త చరిత్రపై ప్రసంగాన్ని ఇచ్చారు.

దేవాలయాలకు శిద్దా విరాళాలు



విరాళాలు అందజేస్తున్న సుబ్బారావు

దర్శి: నియోజకవర్గంలోని పలు దేవాలయాలకు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నాయకుడు శిద్దా రాఘవరావు గురువారం విరాళాలు అందజేశారు. యర్రోబనపల్లి ఆంజనేయస్వామి దేవస్థానానికి రూ.2లక్షలు, నాయుడుపాలెం పోలేరమ్మ దేవాలయానికి లక్ష రూపాయలు, శామంతపూడి శివాలయానికి లక్ష రూపాయలు, కట్టశింగన్నపాలెం పోలేరమ్మ గుడికి రూ.50 వేలు, అబ్బాయిపాలెం రాములవారి గుడికి రూ.50 వేల రూపాయలు, చందలూరు శివాలయం గుడికి రూ.25వేల రూపాయలు విరాళంగా అందజేశారు. శిద్దారాఘవరావు ప్రతినిధి మండాది సుబ్బారావు ద్వారా దర్శిలో ఈ నగదు ఆయా దేవాలయాల నిర్వాహకులకు అందజేశారు. బొగ్గవరపు సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి: ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ప్రజా సమస్యలు పరిష్కారం చేశారు. నాయకులు, కార్యకర్తలతో సమస్యల గురించి చర్చించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం చేసినప్పుడే ప్రజా ప్రతినిధులకు గుర్తింపు వస్తుందన్నారు. ప్రజల సమస్యలుపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని ఆర్థికంగా ఆదుకోవడంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే మంచి సీఎంగా పేరు ప్రఖ్యాతులు, గుర్తింపు పొందారన్నారు. మద్దిశెట్టి శ్రీధర్, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షకీలా అమీన్ బాషా, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, నాయకులు సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు షేక్ సైదా, నాయకులు హరీష్ పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భవతో రోగులకు మెరుగైన సేవలు



రోగులను పరీక్షిస్తున్న స్పెషలిస్ట్ వైద్యుడు

కంభం: ప్రభుత్వ వైద్యశాలల్లో నిర్వహిస్తున్న ఆయుష్మాన్ భవ కార్యక్రమంతో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందుతున్నాయని కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శివనాయక్ మాట్లాడుతూ ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం వైద్యశాలలో గైనకాలజిస్ట్, పీడియాట్రిక్, జనరల్ సర్జన్, ఆప్తమాలజిస్ట్, సైక్రియాటిస్ట్ వైద్యులు అందుబాటులో ఉండి ఓపి చూస్తారని తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి సర్జరీలకు సిఫారసు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోలీసుల అదుపులో జూదరులు

కంభం: మండలంలోని యర్రబాలెం పంట పొలాల్లో పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక ఎస్ఐ పులి రాజేష్ తెలిపారు. అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించగా గ్రామ శివార్లలోని పంట పొలాల్లో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.24 వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శుక్రవారం వారిని కోర్టులో హాజరు పరచనున్నట్లు పేర్కొన్నారు.

బేస్తవారిపేట: మండలంలోని జేబీకే పురం సమీపంలోని పొలాల్లో పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ బి.నరసింహారావు తెలిపారు. పేకాటరాయుళ్ల నుంచి రూ.16,480 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. గ్రామాల్లో నాటుసారా విక్రయిస్తున్న వారి, పేకాట ఆడుతున్న వారి వివరాలు అందజేయాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.

కొమరోలు: పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురు జూదరులను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్ఐ ఎ.సుబ్బరాజు తెలిపారు. మండలంలోని నల్లగుంట్ల అటవీ ప్రాంతంలో బుధవారం పేకాట శిబిరంపై స్థానికుల సమాచారం మేరకు దాడి చేశామని, నలుగురిని అదుపులోకి తీసుకుని 2,100 రూపాయలు స్వాధీనం చేసుకుని వారిని పోలీసుస్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ఎస్ఐ సుబ్బరాజు మాట్లాడుతూ ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

నిరుపేదలకు దుస్తులు, బియ్యం పంపిణీ



దుస్తులు, నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న సభ్యులు

మార్కాపురం టౌన్: పట్టణంలోని భగత్‌సింగ్ కాలనీలోని డీఎస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థుల్లో సేవా స్ఫూర్తిని నింపేందుకు గత నెల వాల్ ఆఫ్ కైండ్‌నెస్ (దయ గల గోడ) కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు వారి ఇంట్లో ఉపయోగించని దుస్తులు, వస్తువులను సేకరించి నిరుపేదలకు గురువారం అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యువకేర్ సంస్థ నిర్వాహకుడు ఆరీఫుద్దీన్, వైఎస్సార్ సీపీ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు ఆసిఫ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మంచి కార్యక్రమం చేపట్టిన ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు ఉస్మాన్ బాషా, హాఫీజ్, అబ్దుల్ రెహ్మాన్, ప్రిన్సిపాల్ కరీముల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైస్తవుల సమస్యలు పరిష్కరించాలి

గిద్దలూరు రూరల్: ప్రభుత్వం క్రైస్తవుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ మేడిది జాన్సన్ కోరారు. గిద్దలూరు పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పీఆర్ కాలనీ చర్చి ఆవరణలో గురువారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గిద్దలూరు ప్రాంతంలో క్రైస్తవులకు సమాధుల స్థలం, పాస్టర్లకు వేతనాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు గోన రంజీత్‌కుమార్, గిద్దలూరు పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణ, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, కార్యదర్శి ఇమ్మానియేల్ పాల్గొన్నారు.